విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు,గురువారం 28,సెప్టెంబర్ 2023

విద్యుత్ చార్జీలను తగ్గించకపోతే జగన్ ప్రభుత్వానికి పతనం తప్పదు

– సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర - నంద్యాల : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలపై విద్యుత్ భారాన్ని తగ్గించి. స్మార్ట్ మీటర్ల ఆలోచన విధానాన్ని విరమించకపోతే 2000 సంవత్సరం బషీర్ బాగ్‌లో జరిగిన విద్యుత్ ఆందోళన స్ఫూర్తితో మరో ఉద్యమం ద్వారా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పతనం తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్ హెచ్చరించారు. రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఆలోచన విధానాన్ని విరమించుకోవాలని ప్రజా ఉద్యమాలపై పోలీసులతో అక్రమ అరెస్టులు చేయడం మానుకోవాలని రాష్ట్ర వామపక్ష పార్టీలు పిలుపు మేరకు జిల్లా సిపిఐ, సిపిఎం పార్టీల ఆధ్వర్యంలో వందలాది మంది కార్యకర్తలతో స్థానిక నూనెపల్లి ఓవర్ బ్రిడ్జి కింద నుండి ప్రదర్శనగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ఎటకు డిమాండ్స్ తో కూడిన మెమొరాండాన్ని ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్, సిపిఎం పట్టణ కార్యదర్శి పి నరసింహులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర ప్రజలు విద్యుత్ చార్జీలు, ట్రూఅప్ చార్జీల పేరుతో 50వేల కోట్ల రూపాయలు విద్యుత్ భారాలు మోపడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుంకయ్య, శ్రీనివాసులు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జీపీఎస్ జీవో ప్రతులను చించి వేస్తూ నిరసన

విశాలాంధ్ర - నంద్యాల : ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సిపిఎస్ ప్రత్యామ్నాయంగా జీపీఎస్ ను రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి ప్రవేశపెట్టి ఆమోదించిన నేపథ్యంలో దీనిని తీవ్రం గా వ్యతిరేకిస్తూ ఎస్టియు రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర సహాధ్యక్షులు చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపాలకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలాలిల ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ప్రభుత్వం ఆమోదించిన జిపిఎస్ ప్రతులను చించి వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏకపక్షంగా జీపీఎస్ ను ఆమోదించడం గతంలో ఇచ్చిన హామీని మరిచి ఈరోజు జిపిఎస్ ను తీసుకురావడం ఉద్యోగుల గొంతుకనొక్కడమే అని భవిష్యత్తులో ఉద్యమాల ద్వారానే పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంకేతిక కమిటీ కన్వీనర్ నాగేంద్రకుమార్,జిల్లా ఉపాధ్యక్షులు జి.పి.వీరప్ప, గోస్పాడు మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, నంద్యాల మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఎయిడెడ్ ప్రసాదు, పరమేశు, సుబ్బయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన అమన్,సమీర అనే విద్యార్థులు అండర్ - 17 విభాగం, పండు అనే విద్యార్థి అండర్ - 14 విభాగంలో రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు కోటయ్య తెలిపారు.బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో హెచ్ఎం మాట్లాడుతూ ఈ నెల 25న కర్నూలు బిక్యాంపు ఉన్నత పాఠశాలలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ లో పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరు త్వరలో గుంటూరు జిల్లా తెనాలి లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ సంచాలకులు దాదాపీర్, పిఈటి భారతి,ఉపాధ్యాయులు శాస్త్రి,రవీంద్రారెడ్డి,శ్రీనివాసులు,రాజశేఖర్ రెడ్డి,బాబు,మోహన్‌రాజు, దేవమణి తదితరులు పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం..

విశాలాంధ్ర - అవుకు : అవుకు పట్టణానికి చెందిన కేబీఎన్ స్కూలు వ్యాను ఎదురుగా వస్తున్న పశువులను తప్పించబోయి పక్కకు వరగడంతో తృటిలో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే అవుకు పట్టణంలోని కేబీఎన్ పాఠశాలకు చెందిన విద్యార్థులను పాఠశాల వదిలిన తర్వాత విద్యార్థులను తీసుకుని చెర్లోపల్లి గ్రామానికి వెళుతుండగా అవుకు జలాశయం వద్ద ఎదురుగా వస్తున్న పశువులను తప్పించబోయి బస్సు ఒకవైపుకు వరగడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదం జరిగిన సమయంలో 20 మంది విద్యార్థులు ఉన్నట్లు ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నట్లు అయింది. సకాలంలో స్పందించిన పాఠశాల యాజమాన్యం విద్యార్థులను మరియొక వాహనంలో వారి ఇళ్లకు చేర్చడం జరిగింది.

101 టెంకాయలు కొట్టిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టును నిరసిస్తూ, జైలు నుంచి త్వరగా విడుదల కావాలంటూ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ అధ్యక్షులు గూడూరు సంజీవ రాయుడు, శెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో అహోబిలం లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో 101 కొబ్బరికాయలు కొట్టి తమ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు విడుదల లక్ష్యంగా ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త తమ నిరసనను శాంతియుతంగా తెలియజేయాలని కోరారు. పోలీసులు, వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా తమ ఆందోళనలను కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. అనంతరం టీడీపీ కార్యకర్తలు సైకో పోవాలి అంటూ నినాదాలు చేస్తూ బాబుకు మేము తోడుగా అంటూ చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పత్తి వెంకటనారాయణ, రామచంద్రయ్య, పేరూరు మహేశ్వర్ రెడ్డి, నీర్కట్ గురప్ప, సెట్టి నరసింహులు, పత్తి కృష్ణారెడ్డి, టంగుటూరి రామచంద్ర, అహోబిలం రాంబాబు, సాయినాథ్, వీరయ్య, నాగవర్ధన్, పేరయ్య పాల్గొన్నారు.

మండల వ్యవసాయ అధికారిగా నిరంజన్

విశాలాంధ్ర - కోయిలకుంట్ల : మండలంలోని రైతు సోదరులకు తెలియజేయడమేమనగా ప్రభుత్వం చే 40 శాతం సబ్సిడీతో రైతు కేజీకి 48 రూపాయల 60 పైసలు చెల్లించి గరిష్టంగా ఐదు ఎకరాల వరకు సెనగ విత్తనాన్ని పొందవచ్చును. ప్రస్తుతం అన్ని పరిధిలో ఖరీఫ్ పంట నమోదు చివరి దశలో ఉన్నందున అక్టోబర్ మూడో తేదీ నుండి అన్ని గ్రామాల ఆర్బికేల్లో శనగ విత్తనం కొరకు నమోదు చేసుకోనవచ్చును. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే విత్తనాలు ఆర్బికే పరిధిలో అందజేయబడును అని ఈ సందర్భంగా రైతు సోదరులకు తెలియజేయడమైనది.

పక్కా ప్రణాళికతో డోన్ అభివృద్ధి

విశాలాంధ్ర - డోన్ రూరల్ : పక్కా ప్రణాళికతోనే డోన్ నియోజకవర్గ అభివృద్ధి ఆర్థి క మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి చేస్తున్నారని ఎంపిపి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుదవారం ఆర్థిక మంత్రి బుగ్గన పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం వద్ద రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గాన్ని తన సొంత ఇంటిలా భావించి నేటి వరకు ఏ రాజకీయ నాయకులు అభివృద్ధి చేయనంతగా అభివృద్ధి చేస్తున్నాడనీ తెలిపారు. ఆర్థిక మంత్రి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ప్రసాద్, 13 వ వార్డు సభ్యులు దినేష్ గౌడ్ వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న బిసి రామనాథ్ రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె : ప్రమాదంలో గాయపడిన వారిని అంబులెన్స్ లో హాస్పిటల్‌కు తరలించి మానవత్వం చాటుకున్న బీసీ రామనాథరెడ్డి. మండలం పరిధిలోని దద్దనాల చెరువు దగ్గర ఆటో డ్రైవర్ ద్విచక్ర వాహనంలో వెళుతున్న దంపతులను ఢీకొనడంతో గాయలతో రోడ్డు పక్కన పడిన అ దంపతులను ఆ దారిలో వెళ్తున్న బీసీ జనార్ధన్ రెడ్డి సోదరులు బీసీ రామనాథ్ రెడ్డీ, సతీమణి బిసి మహేశ్వరమ్మ వారి వాహనాన్ని ఆపి వెంటనే అంబులెన్స్ కి ఫోన్ చేసి బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వైసీపీ పాలన రాక్షస పాలన

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : వైకాపా పాలన రాక్షస పాలన అని మాజీ రాజ్యసభ సభ్యుడు నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. బుధవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం నిమిత్తం, నంద్యాల పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జె.లక్ష్మి నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ నియోజకవర్గ సమన్వయ కర్త బరగోడ్ల హుస్సేన్ బాషా ఆధ్వర్యంలో తులసి రెడ్డి మాట్లాడారు .కేంద్రం లో బిజెపి, రాష్ట్రము లో వైకాపా ప్రభుత్వాలు ఈ రెండు పార్టీ లు రాహువు, కేతువు లాగా వ్యవహరిస్తున్నాయన్నారు. అలాగే ముఖ్య మంత్రి జగన్ రాయలసీమ వాసిగా ఉంటూ సీమకు తీరని ద్రోహం చేస్తున్నాడన్నాడు. జగన్ మాట తప్పడం ప్రతి రోజు దిన చర్యగా మారిందన్నారు. రాష్టంలో రాక్షస పాలన అంతం కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అటు కేంద్రం లో రాహుల్ గాంధీని ప్రధాని గా గెలిపించుకుందామని, ఇటు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ సమన్వయకర్త బరగొడ్ల హుస్సేన్ బాషా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వంకి ప్రత్యేక హెూదా మీద తొలి సంతకం చేయడం జరుగుతుందన్నారు. అలాగే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు రుణమాఫీ అనేక ప్రభుత్వ పథకాలను ప్రజల మేలుకొరకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి శంసుల్ హక్, కాంగ్రెస్ పార్టీ రుద్రవరం మండల అధ్యక్షులు శ్రీనివాసులు, కాంగ్రెస్ దొర్నిపాడు మండల అధ్యక్షులు చాకలి నాగయ్య, నంద్యాల పార్లమెంట్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సంజీవ కుమార్, లక్ష్మయ్య, నాగేంద్ర, బాషా, కిషోర్, రాజు,హుస్సేన్ బాషా, శ్రీరామ్, నాగరాజు, నవీన్, నరసింహరెడ్డి, ఉత్తన్న, సుబ్బారాయుడు, అమిర్, హరుణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : ఈనెల 20వ తారీఖున స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నందికొట్కూరు నియోజకవర్గ స్థాయి ఎంపిక పోటీలు నందికొట్కూరు జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వహించిన, స్కూల్ గేమ్స్ పోటీలలో మల్లెం గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి వాలీబాల్ క్రీడలో అండర్ 14 , అండర్ 17 బాలికలు మొదటి స్థానంలో విజయం సాధించారు. నందికొట్కూరు నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారని వ్యాయామ ఉపాధ్యాయుడు పి శ్రీనివాసులు తెలిపారు .అంతేకాకుండా అండర్ 14 బాల్ బ్యాడ్మింటన్ లో మధుశేఖర్ అండర్ 17 బాల్ బ్యాట్మింటన్ లో దయాకర్, ఎంపికయ్యారు అని మల్లెం గ్రామ వైస్ ఎంపీపీ, మండల కన్వీనర్ తోకల కృష్ణ రెడ్డి పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి మంచి పేరు తీసుకోవచ్చారని విద్యార్థులను అభినందించారు. తన వంతు సహాయ సహకారాలు క్రీడాకారులకు ఎల్లప్పుడూ ఉంటాయి అని వారు హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో విజయం సాధించి జిల్లాస్థాయి ఎంపిక కావడం చాలా సంతోషమని వారు తెలిపారు.విద్యార్థులు ఇలాగే కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు తెలిపారు.అనంతరం విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ, వైకాపాలు రాహు కేతువులు

విశాలాంధ్ర - నంద్యాల : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం రాహుకేతువులుగా దాపురించాయని మాజీ రాజ్యసభ సభ్యులు, రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్ తులసిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం నంద్యాల పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు జే.లక్ష్మీ నరసింహ యాదవ్ అధ్యక్షతన నంద్యాల జిల్లా కార్యాలయం నందు పత్రిక సమావేశంలో తులసిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి దేశాన్ని అప్పుల భారత్ చేసిందని, 67 సంవత్సరాలలో పండిట్ నెహ్రూ మొదలుకొని మన్మోహన్ సింగ్ వరకు 13 మంది ప్రధానుల కాలంలో కేంద్ర ప్రభుత్వం 46 లక్షల కోట్లు అప్పు చేయగా 2014 నుంచి 2023 వరకు కేవలం 9సంవత్సరాల కాలంలో మోడీ ప్రభుత్వం 109 లక్షల కోట్లు అదనంగా అప్పు చేసిందన్నారు. దేశాన్ని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెట్టిందని ఆరోపించారు. జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిం దని, కేవలం నాలుగు సంవత్సరాలలో లక్షల కోట్ల రూపాయల అప్పు చేసి రాష్ట్రాన్ని రునాంధ్రప్రదేశ్‌గా మార్చిందన్నారు. లాండ్, శాండ్, వైన్, ఎర్రచందనం, ఎర్రమట్టి,సబ్సిడీ బియ్యం మాఫియాలు స్వైర విహారం చేస్తున్నాయని, అవినీతి ఆంధ్రప్రదేశ్ గా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దాసరి చింతలయ్య, అధికార ప్రతినిధి ఉకోటు వాసు, టౌన్ ఉపాధ్యక్షులు ఆనందరావు, సలాం, కో ఆర్డనేటర్ ఫరూక్, శివారెడ్డి మైనారిటీ నాయకులు రియాజ్, అహమద్ ఉసేన్ లింగారెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజలకు రక్ష... జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర- ఉయ్యాలవాడ: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు సంపూర్ణ ఆరోగ్య రక్ష అని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు అన్నారు. బుధవారం మండలంలోని అల్లూరు గ్రామ సచివాలయంలో సిబ్బందికి సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 9514 కుటుంబాలు ఉండగా 3011 కుటుంబాల వద్దకు ఐదు గ్రామ సచివాలయాలు పరిధిలో వాలంటీర్లు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే పూర్తి చేశారన్నారు. మిగిలిన సచివాలయాల్లో దశలవారీగా సర్వే పూర్తి చేయడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి అబ్దుల్ రహీం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అహోబిల క్షేత్రం పర్యాటక కేంద్రంగా ఎంపిక

మంత్రి రోజా చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సేతురామన్

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం మీద అహోబిలం క్షేత్రం ఉత్తమ గ్రామీణ పర్యాటక కేంద్రంగా ఎంపికైంది. ఈ సందర్భంగా అహోబిల మఠం కమ్యూనికేషన్ అధికారి కిదాంబి సేతురామన్ ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి రోజా చేతుల మీదుగా బుధవారం విజయవాడలో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సేతురామన్ మాట్లాడుతూ అహోబిల నరసింహుని కృపవల్ల, అహోబిల మఠం పీఠాధిపతి ఆశీస్సులతో ఈ అవార్డు లభించిందన్నారు. ఇందుకు సహకరించిన కన్నబాబు ఐఏఎస్, నిశాంతి ఐఏఎస్, శ్రీ మల్ రెడ్డి, సత్యనారాయణ డి టి ఓ, గోపాల్ అసిస్టెంట్ డిటిఓ, నంద్యాల ఇంటెక్ చాప్టర్ కన్వీనర్ శివకుమార్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వంచే అందుకున్న అవార్డు ప్రహ్లాద వరద స్వామికి సమర్పిస్తామన్నారు.

సార్ మా సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణం పొదుపు భవనంలో మండల అభివృద్ధి అధికారి శివరామయ్య ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి , డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ పుల్లయ్య , డోన్ సబ్ డివిజనల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి తోపాటు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం ఈ కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని తమకి ఇంటి స్థలాలు కావాలంటూ వినతి పత్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి కి జిల్లా అధికార యంత్రాంగానికి అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా వికలాంగుల సంక్షేమ అధికారి హాజరు కాకపోవడంతో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రంధాలయ భవనాన్ని పూర్తి చేయండి

విశాలాంధ్ర -గడివేముల : మండలం కేంద్రమైన గడివేముల లోని స్థానిక గ్రంధాలయాన్ని కర్నూల్ జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ప్రకాష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ గ్రంధాలయ రికార్డ్స్ అన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నూతన గ్రంధాలయ భవనాన్ని సందర్శించి అక్కడి పనులు పరిశీలించారు.నూతన భవన నిర్మాణ పనులు ఎందుకు నిలిచిపోయాయా ఇంజనీర్ జోసప్ప తో మాట్లాడి త్వరగా నూతన గ్రంధాలయ భవన పనులను పూర్తి చేయాలనీ కోరారు.ఇంజనీర్ జోసప్ప మాట్లాడుతూ త్వరగా నూతన భవనాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల గ్రంధాలయ అధికారి వెంకరేశ్వరరెడ్డి, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాండురంగాపురం పంచాయతీకి ఉత్తమ అవార్డు

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామపంచాయతీకి రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు వచ్చినట్లు జిల్లా పంచాయతీ కార్యదర్శి మంజుల వాణి, నంద్యాల ఈఓఆర్డి మహీధర్ రెడ్డిలు తెలిపారు. బుధవారం ప్రపంచ పర్యాటక దినము పురస్కరించుకొని ఏపీ టూరిజం శాఖ వారు విజయవాడ తుమ్మల పల్లి కళా క్షేత్రం నందు రాష్ట్ర టూరిజం ఎక్సెన్స్ 2023 రాష్ట్రస్థాయి అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించినట్లు వారు అన్నారు.కాగా రాష్ట్ర స్థాయిలో నంద్యాల మండలం పాండురంగాపురం గ్రామ పంచాయతీ ఎన్నిక కావడం జరిగిందన్నారు. అందులో భాగంగా బెస్ట్ సివిక్ మేనేజ్మెంట్ టూరిజం అవార్డు రాష్ట్ర పర్యాటక టూరిజం శాఖ మంత్రి రోజా చేతులమీదుగా పాండురంగాపురం గ్రామ సర్పంచ్ ఎర్రబోలు. డోలావతి అందుకున్నట్లు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అంకన్న,రాధ మరియు గ్రామ పెద్దలు ఉమా మహేశ్వర్ రెడ్డి,అప్పి రెడ్డిలు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు అందుకున్న సర్పంచ్ డోలావతి నీ జిల్లా అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు అభినందించారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కొత్తగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు జిల్లా పరిషత్ బాలుర,బాలికల ఉన్నత పాఠశాలలను,మండల పరిషత్ ప్రధాన ప్రాథమిక పాఠశాలను పరిశీలించామన్నారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేశారు.కార్యక్రమంలో హెచ్ఎం కోటయ్య,బిఎల్ఓలు ధరణి,ప్రసన్న,పర్వీన్,నరేష్,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అరెస్టుకు వ్యతిరేకంగా సామూహిక నిరాహార దీక్షలు

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులను నిరసిస్తూ పట్టణంలో 15వ రోజు చేపట్టిన రిలే నిరాహారదీక్షలో టిడిపి శ్రేణులు, లాయర్లకు శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు వక్కలగడ్డ మల్లికార్జునలు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవంలో అవినీతి మచ్చలేని చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసు పెట్టడంతో వివిధ రాష్ట్రాల్లో యువత, ఐటీ ఉద్యోగులు స్వచ్ఛందగా రోడ్లపైకి వచ్చి మద్దతుగా నిలిచారన్నారు. కేంద్రం జోక్యం చేసుకుని రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు,టీడీపీ నాయకులు, గిరి రాజు, కేశవరెడ్డి, బలరాం నాయక్, గోవింద్ రెడ్డి, మున్నా, వెన్న శ్రీధర్, మండల అధ్యక్షుడు జెట్లీ వేణుగోపాల్, వంగాల శివరామిరెడ్డి, శివప్రసాద్ రెడ్డి మండల అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - బనగానపల్లె : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు బనగానపల్లె పట్టణంలో స్థానిక టీడీపీ పార్టీ కార్యాలయం నందు యాదవ సంఘం ఆధ్వర్యంలో సామూహిక నిరాహార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎటువంటి ఆధారాలు లేకపోయినా కక్ష సాధింపు చర్యల్లో భాగంగా అక్రమ కేసు బనాయించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకుడు బాజీ చౌదరి, కాట్రే రెడ్డి మల్లికార్జున్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కాసింబాబు, రాయలసీమ సలాం, అత్తర్ కలాం, ఖాదర్, లాయర్ నాగేంద్ర రెడ్డి, రామ సుబ్బారెడ్డి, కృష్ణ నాయక్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర - నంద్యాల : మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 15 వ రోజుకు చేరుకున్నాయి. ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న దీక్షల్లో 15వ రోజు బుధవారం రజక సంఘ నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీక్షలను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, మాజీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్లో రెండు లక్షల మంది నిరుద్యోగులు ఉపాధి పొందారని, ఇందులో అవినీతి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. విద్యుత్ చార్జీలు ఇబ్బడి ముబ్బడిగా పెంచేశారని, జగన్ పాలనలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతుందని ఆరోపించారు. అనంతరం ధీక్షలో కూర్చున్న వారికి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి, మాజీ మంత్రి ఫరూక్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. 15వ రోజు ధీక్షలో కూర్చున్న రజక సంఘం నాయకులు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు, రాము, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు,గురువారం 28,సెప్టెంబర్ 2023

మాట తప్పిన సీఎం...పెంచిన విద్యుత్ చార్జిలు తగ్గించాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి నేడు చార్జిలు పెంచి ప్రజలను ఇబ్బందుకు గురిచేస్తుందని వామపక్షపార్టీ నేతలు వైసీపీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సీపీఐ, సీపీఎం, ఎస్‌యూసీఐ, సీపీఐఎంఎల్ (న్యూడెమొక్రసీ) పార్టీల ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి పీ.రామకృష్ణారెడ్డి, సీపీఎం నగర కార్యదర్శి రాజశేఖర్ అధ్యక్షతన ఆందోళన చేశారు. ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఐ జిల్లాకార్యదర్శి బి.గిడ్డయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్‌లు మాట్లాడుతూ పాదయాత్ర సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన సమయంలో విద్యుత్ ధరలు పెంచనని హామీ ఇచ్చిన సీఎం ఇప్పటికి సుమారు 9సార్లు విద్యుత్ ధరలు పెంచాడని విమర్శించారు. విద్యుత్ చార్జిలను పెంచడమే కాకుండా ట్రూలాఫ్ చార్జిల పేరుతో పెద్దఎత్తున అదనపు బారం వేస్తూ పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు.ప్రభుత్వం రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్‌కు తూట్లు పొడిచే విధంగా రైతుల బోర్లకు మీటర్లు పెట్టాలని

చూస్తుందన్నారు. రైతుల మీటర్ల రీడింగ్ తీసీ వారి బిల్లులు ప్రభుత్వమే నగదు బదిలీ చేస్తామని చెప్పడం, ఉచిత విద్యుత్‌కు తూట్లు పొడిచే కుట్ర చేస్తుందని విమర్శించారు. ప్రభుత్వం మీటర్లు పెట్టాలనుకుంటే బోర్ల వద్ద పెట్టాల్సిన అవసరం లేదని ట్రాన్స్‌ఫారం వద్ద పెట్టవచ్చని రైతులను మభ్యపెట్టె చర్యలు మానుకోవాలని,వెంటనే ప్రభుత్వం పెంచిన విద్యుత్‌చార్జిలు తగ్గించాలని, ట్రోలాఫ్‌చార్జిలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వామపక్షపార్టీల ఆద్వర్యంలో రాబోయో రోజుల్లో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం,సీపీఐ నగర సహాయ కార్యదర్శులు డీ శ్రీనివాసరావు, సీ మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జీ చంద్రశేఖర్, నగర కార్యవర్గ సభ్యులు బీసన్న, ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు బాబయ్య, సీపీఎంనాయకులు నిర్మలమ్మ, రాముడు, దేవసహాయం, డివైఎఫ్ఐ నాగేష్, ఎస్‌యూసీఐ నాగన్న, సీపీఐఎంఎల్ న్యూడెమొక్రసీ నాయకులు మల్లిఖార్జున, సీపీఐ నాయకులు గిడ్డమ్మ, అమీనాభి, కోటమ్మ, అన్వర్ తదితరులు ఉన్నారు.

కామ్రేడ్ కాజా హుస్సేన్ మృతి పార్టీకి తీరనిలోటు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : సీపీఐ కర్నూల్ నగర కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ ఖాజా హుస్సేన్ మృతి పార్టీకి తీరనిలోటని సీపీఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య అన్నారు. బుధవారం ఖాజాహుసేన్ సంస్మరణ సభ సీఆర్ భవన్‌లో జరిగింది ఈ కార్యక్రమానికి సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి అధ్యక్ష వహించగా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ గిడ్డయ్య ,సీనియర్ నాయకులు జగన్నాథం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కామ్రేడ్ కాజా హుసేని ఈనెల 19వ తేదీ రోడ్డు ప్రమాదంలో మరణించడం పార్టీకి తీరనిలోటన్నారు.ఖాజా హుస్సేని 1994 నుండి పార్టీలో పనిచేస్తూ కర్నూలు నగరంలో పార్టీ విస్తరించడానికి ఎంతో కృషి చేశారనిపేర్కొన్నారు. నగరంలో పేదల కోసం కమ్యూనిస్టు పార్టీ చేసిన ఇండ్ల స్థలాల భూ పోరాటంలో అగ్రభాగాన ఉండి అనేక కేసుల్లో ఎదుర్కొని పార్టీ కోసం నిజాయితీగా ,నిబద్ధతతో పనిచేయడం జరిగిందన్నారు. ఆయనకు ఇద్దరు కుమారులు ఉన్నారు వారికి కమ్యూనిస్టు పార్టీ ఎల్లవేళలా అండ ఉంటుందని కామ్రేడ్ ఖాజా హుస్సేనీ ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నామన్నారు. ఖాజా హుస్సేన్ కుటుంబానికి రూ55,000 నగర పార్టీ ఇవ్వడం అభినందనీయమన్నారు.భవిష్యత్తులో కుటుంబానికి అండదండగా ఉంటామని కుటుంబ సభ్యులకి హామీ ఇవ్వడం జరిగింది. ఖాజా హుస్సేన్ సతీమణి అమినాభీకి జిల్లా పార్టీ కార్యదర్శి గిడ్డయ్య,జగన్నాథం,మునెప్ప,రామకృష్ణారెడ్డి,మహేష్, శ్రీనివాసరావు,చంద్రశేఖర్,వెంకటేష్,గిడ్డమ్మ,మల్లన్న ,అన్వర్ ,నాగరాజు,బిసన్న చేతుల మీదుగా 55వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.

ఉద్యోగులకు చీకటి రోజు

విశాలాంధ్ర - కర్నూలు : ఆంధ్ర ప్రదేశ్ లో 13 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మిక, పెన్షనర్ల కు ఈ రోజు జీపీఎస్ చీకటి రోజు అని, దీన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకునే ప్రసక్తే లేదని,పాత పెన్షన్ పునరుద్ధరణ చేసే వరకు మా పోరాటం కొనసాగుతుందని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న, జిల్లాధ్యక్షులు యస్. గోకారి,జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కే. జనార్థన్ తెల్పారు. ఈ మేరకు వారు నేడు అసెంబ్లీ లో జిపియస్ బిల్లును ఆమోదించినందుకు నిరసన గా రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట జీపీఎస్ బిల్లు ప్రతులను మంటల్లో కాల్చి నిరసన తెల్పారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన నిరసనకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షన్లకు సంబంధించి ప్రస్తుతం ముఖ్యమంత్రి ఆనాడు ప్రతిపక్ష నేతగా ప్రజా సంకల్ప యాత్రలో గల్లి గల్లిన మేము అధికారంలోకి వస్తే ఒక వారం లోపే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అధికారంలోకి వచ్చి ఇప్పటికి నాలుగున్నర సంవత్సరాల తర్వాత, దుర్మార్గమైన జిపిఎస్ ను అమలు చేస్తామని అసెంబ్లీ లో బిల్లు ఆమోదించడం, ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా,ఉద్యోగులను మోసం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వెంటనే జి.పి.యస్ బిల్లును ఉపసంహరించుకొని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధిం చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు గోవిందు,హనుమంతు ,శేఖర్, పవిత్రం ,శివ నాగిరెడ్డి ,వెంకటరాముడు, ప్రసాదు, మురళి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ముద్రలు లేకుండా తూనికలు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు : తూనికల కొలతల మిషన్లకు లీగల్ మెటరాలజీ శాఖకు సంబంధించిన ముద్ర లేకుండా రేషన్ దుకాణా దారులు బియ్యం వస్తే కఠిన చర్యలు తప్పవని లీగల్ మెటరాలజీ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూరు లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం నందు రేషన్ షాపుల కొలతల మిషన్లను తనిఖీ నిర్వహించి ముద్రలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 39 రేషన్ షాపులు ఉన్నాయని తెలిపారు. తూనికల మిషన్లలో ఏవైనా తేడాలుంటే సరిచేసి ముద్రించడం జరుగుతుందని వెల్లడించారు.ముద్రలు లేకుండా తూకాలలో అవకతవకలకు పాల్పడితే లీగల్ మెటరాలజీ చట్టం ప్రకారం శాఖా పరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అనివార్య పరిస్థితుల్లో ఎవరైనా ముద్రలు వేయించుకోని పక్షంలో ఈ నెల 29న ఎమ్మిగనూరు మార్కెట్ యార్డ్ నందు క్యాంపు నిర్వహించడం జరుగుతుందని,వెరిఫికేషన్ చేయించుకొని ముద్రలు వేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లీగల్ మెటరాలజీ లైసెన్సుడ్ సిబ్బంది శ్రీనివాసులు, గోవిందు, రాజశేఖర్, డీలర్లు పాల్గొన్నారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర - నందవరం : మండలం లో కరువు సహాయక చర్యలు చేపట్టాలని,ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పొంపన్న గౌడ్,కౌలు రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు శాంతన్న, అన్నారు. బుధవారం నందవరం లో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023 సంవత్సరంలో రైతులు ఖరీఫ్లో వేసుకున్న పంటలు ప్రత్తి, మిరప, ఆముదము, కంది వేరుశనగ, సజ్జ, కొర్ర,మొక్కజొన్న ,తదితర పంటలు అరాకర వర్షాలతో దెబ్బతిని పోవడం జరిగింది కావున ప్రభుత్వము వెంటనే యుద్ధ ప్రాతిపదికన గ్రామాలలో కరువు సహాయ పనులు చేపట్టి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య ,మునిస్వామి,చెన్నప్ప, బంగారప్ప, భీమన్న, తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా బండలాగు పోటీలు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : పొట్లూరు గ్రామంలో వెలిసిన మాత మారెమ్మ జాతర ఐదు రోజులపాటు కొనసాగుతుంది జాతర సందర్భంగా పాల పల్ల వృషభాలకు పోటాపోటీగా బండలాగుడు పోటీలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈ పోటీల్లో 24 జతల కాండ్ల వృషభలు పాల్గొన్నాయి గురువారం న్యూ క్యాటగిరి విభాగం బండలాగుడు పోటీలు,శుక్రవారం సీనియర్ విభాగం బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. అనంతరం గెలుపొందిన విజేతల వృషభ యజమానులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నగదు బహుమతులు అందజేస్తారు. ఈ పోటీలకు గ్రామంలో ఉన్న భక్తులు ఇతర గ్రామాల భక్తాదులు ఏడాదికి ముందే విరాళాలు ప్రకటిస్తారు. మారెమ్మ జాతరలో పలు సాంస్కృతి కార్యక్రమాలు భజన పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులను అందజేశారు. గ్రామంలో భారీ ఎత్తున జాతరను ఘనంగా నిర్వహిస్తారు. పాల పల్ల వృషబాలకు బండలాగుడు పోటీలు ఇంకను కొనసాగుతూనే ఉన్నాయి.

మచ్చలేని నాయకుడు కోట్ల

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి మచ్చలేని నాయకుడని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నీలకంతప్ప అన్నారు. బుధవారం కోట్ల విజయభాస్కర్ రెడ్డి 22వ వర్ధంతి సందర్భంగా కోట్ల సర్కిల్లో ఉన్న కోట్ల విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు భారీ గజమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ దిలీప్ దోక,కార్యదర్శి సాయినాథ్,దేవిశెట్టి వీరేష్, శ్రీనిత్,నిసర్ అహ్మద్,మద్దిలేటి, రాము తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసాలో వాలంటరీ చేతివాటం

నకిలీ కౌలు రైతు కార్డుతో ప్రభుత్వ సొమ్ము స్వాహా..

విశాలాంధ్ర - కోడుమూరు : రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల్లో భాగంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతులు,కౌలు రైతులను ఆర్థికంగా ఆదుకునే దిశగా రైతు భరోసా పేరుతో కేంద్రం అందించే రూ.2000లు తో పాటు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.5500లు కలిపి మొదటి విడత రూ.7500లు నగదును రైతులకు,కౌలు రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తుంది. రైతు భరోసా పథకం అమలులో రైతులు, కౌలు రైతుల వివరాల సేకరణను గ్రామ వాలంటీర్లకు అప్పగించింది.దీంతో సదరు వాలంటరీ తనకున్న 50ఇళ్ళల్లోని కుటుంబ సభ్యుల వివరాల నుంచి రైతులు,కౌలు రైతుల వివరాలు సేకరించి వారిచే భూములకు సంబంధించిన అన్ని ఆధారిత పత్రాలను రైతు భరోసా కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బంది విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ (వీఆర్వో), విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్(వీఏఏ)లకు అప్పగించిన తర్వాత వారి పరిశీలన అనంతరం రైతు భరోసా లబ్ధిదారులను గుర్తించే బాధ్యత సంబంధిత అధికారులందరికీ ఉంది.ఈ నేపథ్యంలో గ్రామంలోని ఒక వాలంటరీ రైతు భరోసా లబ్ధిదారుల ఎంపికలో తనకు అనుకూలమైన వారిని ఎంచుకొని, రైతు భరోసాకు అనర్హులైన వారి భూముల వివరాలతో వున్న ఆధారిత పత్రాలను జతచేసి, నకిలీ కౌలు రైతు కార్డులు పంపిణీ చేసి అవకతవకలకు పాల్పడిన ఘటన మండలంలోని ప్యాలకుర్తి గ్రామంలో ఆలస్యంగా వెలుగు చూసింది.వివరాల్లోకి వెళితే... బాధిత రైతు రంగన్న సోదరుడు వెంగోటి వెంకన్న స్థానిక రైతులు మాజీ సర్పంచ్ బాలప్ప గారి రంగన్న,చిన్న వెంకన్న,జుట్ల సర్వేశ్వరులు, కేశవులు తదితరులతో కలిసి బుధవారం పట్టణంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం చేరుకొని రైతు రంగన్న భూమిపై వాలంటరీ,వీఆర్వోలు కుమ్మక్కై నకిలీ కార్డు సృష్టించి,రైతు భరోసా లబ్ధి పొందారని, ఈ విషయంపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ జయన్నకు ఫిర్యాదు చేశారు.భరోసా లబ్ధిదారుడు :పి మద్దిలేటి..కౌలు రైతును ఫోన్లో సంప్రదించగా నేను అలంపూర్ గ్రామంలోని మాంటిస్సోరి స్కూల్లో తాత్కాలిక ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్నాను. నాకు కౌలు కార్డు మంజూరు చేసినట్లు వాలంటరీ చెప్పితే తెలిసింది. ఈనెల 13వ తేదీన నా అకౌంట్లో రూ.7500లు రైతు భరోసా సొమ్ము అయ్యాయని వాలంటరీ తెలిపాడు. దీంతో నా పేరుతో కౌలు రైతు కార్డు ఎందుకు పెట్టించారని,నాకు ప్రభుత్వ సొమ్ము వద్దని,తిరిగి వాలంటరీ ఖాతాకు జమ చేశానని లబ్ధిదారుడు పేర్కొన్నాడు.
ఈవిషయమై తహశీల్దార్‌ను జయన్నను వివరణ కోరగా : ఫిర్యాదు అందుకున్న వెంటనే వీఆర్వోకు ఫోన్ చేసి వెంటనే కౌలు కార్డు రద్దు చేయాలని ఆదేశించారు. నకిలీకౌలు రైతు కార్డుపై విచారించి, బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటానన్నారు.

పెట్రోల్ పోసుకొని మహిళ ఆత్మహత్య యత్నం

విశాలాంధ్ర - కోసిగి : పొలం సమస్య పరిష్కారం కాలేదని గత నాలుగు సంవత్సరాల నుంచి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగి అలసిపోయి చివరకు తహశీల్దార్ కార్యాలయం లోనే పెట్రోల్ పోసుకొని బుధవారం ఆత్మహత్యా యత్నం చేసుకుంది. వివరాల్లోకి ళితే మండల పరిధిలోని వందగల్లు గ్రామానికి చెందిన సరస్వతి అనే మహిళ పొలం సమస్య పరిష్కారం కోసం గత నాలుగు సంవత్సరాల నుంచి మండల తహశీల్దార్ రుద్రగౌడ్ కు ఎన్నో వినతి పత్రాలు అందించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింద ని తీవ్ర మనస్థాపానికి గురై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసుకుంది. గతంలో వీఆర్ఓగా పనిచేసిన మర్రిస్వామి (లేట్) తన పేరు పైన ఉన్న 187 సర్వేనెంబర్ సంబంధించిన భూమిని అదే గ్రామానికి చెందిన పంపారెడ్డి అనే రైతుకు అమ్మడం జరిగిందని , అయితే ఆ రైతు 187 సర్వే నెంబర్లు కాకుండా , సరస్వతి పొలమైన 180 సర్వే నెంబర్లలో అక్రమంగా సాగు చేసుకుంటున్నాడు. అక్రమంగా సాగు చేస్తున్న పంపా రెడ్డి రైతునుండి తమ పొలం ఇప్పించాలని సరస్వతి పలుమార్లు తహశీల్దార్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితురాలు ఆవేదనతో కన్నీటి పర్యంతమైంది. గతంలో పలుమార్లు అర్జీ ఇచ్చిన సమయంలో సైతం కంట తడి పెట్టిన సంఘటనలు కూడా చాలా ఉన్నాయని , అయినా కూడా న్యాయం జరగలేదని గ్రామస్తులు తెలిపారు. పెట్రోల్ పోసుకున్న సమయంలో కార్యాలయానికి వచ్చిన ప్రజలే అక్కడ మేల్కొని పెట్రోల్ బాటిల్ ను ఆమె నుంచి తీసుకోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. వెంటనే కార్యాలయంలో ఉన్న నీటితో తడిపేశారు. చికిత్స నిమిత్తం ద్విచక్ర వాహనంపై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగింది.

కరువు జిల్లాగా ప్రకటించాలి

విశాలాంధ్ర-దేవనకొండ : కరువు జిల్లాగా ప్రకటించి తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఎపి రైతుసంఘం జిల్లా సహాయకార్యదర్శి జగదీష్ అన్నారు.రైతుసంఘం అద్వర్యంలో వ్యవసాయ కార్యాలయం ఎదుట మండల కార్యదర్శి శివశంకర్ అధ్యక్షతన రైతుసంఘం ధర్నా చేశారు.వారు మాట్లాడుతూ వరస కరువుతో రైతులు సంక్షోభంలో కురుకుపోయారన్నారు. కరువుతో అల్లాడుతున్న రైతు లను ఆదుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందారన్నారని, సాగు వ్యయం పెరిగిపోవడంతో పెట్టుబడి పెట్టె పరిస్థితి కూడా రైతుకు లేదని అన్నారు.ప్రతిఏడాది కరువు నివేదికలు పంపించామని అధికారులు చెబుతూన్న రైతుకు నష్టపరిహారం అందడం లేదన్నారు.దుర్బర పరిస్థితుల్లో కర్నూలు జిల్లా ను కరువు జిల్లా గా ప్రకటించి ఇన్పుట్ సబ్సిడీ, పంటల భీమా ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతుకు

ఎకరానికి ముప్పై వేలు పరిహారం ఇవ్వాలని బ్యాంకులలో అప్పులు రూ.2లక్షలు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ నాయకులు వెంకటేశ్వర రెడ్డి , దేవనకొండ, కోటకొండ, దుప్పనగుర్తి, పాలకుర్తి, గుడిమిరాళ్ల నాయకులు ఇబ్రహీం, ఎం. రాజు, నెట్టేకల్, ఎం. మధు, బూసల నాగరాజు, వడ్డే నాగరాజు, వి. గోవిందు, వి. లక్ష్మన్న, బొబ్బే గోవిందు, మహమ్మద్ షరీఫ్, రహిమాన్, వి. నాగరాజు, ఉపేంద్ర, గోకారి, శ్రీను, మధు, దస్తగిరి, వెంకటేష్, కౌలుట్ల, రంగస్వామి, మద్దిలేటి రైతులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - చిప్పగిరి : కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పుడే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు లోని జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిలుపుమేరకు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా అధ్యక్షులు సుధాకర్ బాబు ఆదేశాల మేరకు ఆలూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగంపల్లి లక్ష్మన్న ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిప్పగిరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ త్వరలో జరిగే పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగించి కేంద్రం తో పాటు ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆలూరు తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు ఈరన్న, ఆలూరు, హాల హార్వి, చిప్పగిరి, మండలాల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉరుకుందప్ప, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు నగరూరు విద్యార్థులు

విశాలాంధ్ర - ఆస్పరి : మండల పరిధిలోని నగరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అస్మిత, అనితలు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు పుల్లమ రాజు, జూనియర్ - 2 ప్రధానోపాధ్యాయులు రవికుమార్, వ్యాయమ ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి లు తెలిపారు. మంగళవారం స్థానిక పాఠశాలలో రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినీలను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్, సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పుల్లమ రాజు మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన కర్నూలు బి క్యాంపు ఉన్నత పాఠశాల యందు నిర్వహించిన జిల్లాస్థాయి అండర్-14 విభాగంలో అనిత, అండర్-17 విభాగంలో 10వ తరగతి చదువుతున్న అస్మితలు రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో మంచి ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ నెల 29,30, అక్టోబరు1వ తేదీలలో గుంటూరు జిల్లా, తెనాలిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొంటున్నట్లు వారు తెలిపారు.

న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చేయాలి

విశాలాంధ్ర - పత్తికొండ : న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకువచ్చి తక్షణమే అమలు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణయ్య, రంగస్వామి, ఐ ఏ ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేంద్ర కుమార్ లు డిమాండ్ చేశారు. ఐఏఎల్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు బుధవారం పత్తికొండలో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఎదురుగా నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయవాదులపై నిత్యం ఏదో ఒకచోట దాడులు జరుగుతూనే ఉన్నాయని, న్యాయవాదులకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకువచ్చి తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లా నేస్తం పథకాన్ని ప్రతి నెల అమలు చేయాలని, 35 సంవత్సరాలు నిండిన న్యాయవాదులకు వెల్ఫేర్ ఫండ్ అవకాశం కల్పించాలన్నారు. న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.మృతి చెందిన న్యాయవాదుల కుటుంబాలకు 12 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సత్యనారాయణ, న్యాయవాదులు మల్లికార్జున, మధు బాబు, నరసింహులు, లక్ష్మన్న, రవి ప్రకాష్, నెట్టేకల్, రమేష్ బాబు, జటంగి రాజు, వాసుదేవ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరలకు రక్షణ ఎక్కడ..?

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన వడ్డెర కులస్తులకు రక్షణ కరువైందని,వడ్డే భవ్యశ్రీని(17) హత్య చేసిన కామ క్రూర మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని అఖిలభారత వడ్డే ఓబన్న సేవా సమితి ఆధ్వర్యంలో వడ్డెర కులస్తులు జిల్లా అధ్యక్షులు ఓర్పు శ్రీనివాసులు ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి వడ్డెర సంఘం అధ్యక్షులు, బైచిదేరి గ్రామ సర్పంచ్ మహాదేవ మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పెనమలూరు మండలం, వేణుగోపాలపురం గ్రామంలో ఇంటర్మీడియట్ చదువుతున్న మైనర్ విద్యార్థిని భవ్యశ్రీ పై హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వడ్డెర కులస్తుల ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని అధికారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత వడ్డే ఓబన్న సేవా సమితి నాయకులు మోహన్, పులికొండ,రాము, గిడ్డయ్య, నాగరాజు ,నరసింహులు, మల్లికార్జున ,లింగప్ప, చిదానంద ,తిమ్మప్ప, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ ఏర్పాటు పై అధికారులు స్పందించాలి

విశాలాంధ్ర - దేవనకొండ రూరల్ : మండల కేంద్రమైన దేవనకొండలో ప్రభుత్వ హాస్టల్ ఏర్పాటుపై అధికారులు తక్షణమే స్పందించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు బి.రంగన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.మధు, భాస్కర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీగా వెల్లి తహశీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేవనకొండ మండల కేంద్రంలో "ప్రభుత్వ సంక్షేమ వసతి గృహం"ను ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ బాలుర వసతిగృహం ఏర్పాటు విషయంలో ఎందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు నోరు తెరవడం లేదన్నారు. హాస్టల్ వసతి ఏర్పాటు చేసేంతవరకు దశల వారి ఆందోళన కార్యక్రమాలకు పూనుకుంటామని వారి సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు సురేంద్ర, ఏఐవైఎఫ్ మండల నాయకులు రవి, రామాంజనేయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర- పత్తికొండ: మండలంలోని పందికోన గ్రామంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా భగత్ సింగ్ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ తాలూకా అధ్యక్షులు పెద్దయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మునిస్వామి లు మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్రోద్యమ ఉద్యమంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా విప్లవ యువకిశోరం భగత్ సింగ్ చేసిన పోరాటం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి,గ్రామ పెద్ద శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ తాలూకా నాయకులు రవి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కరువు మండలం గా ప్రకటించాలి

విశాలాంధ్ర - గోనెగండ్ల : గోనెగండ్లను కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ రైతు సంఘం ఉపాధ్యక్షులు పంపన్న గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి నాగప్ప లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023సంవత్సరంలో రైతులు ఖరీఫ్ లో వేసుకున్న పంటలు,పత్తి,మిరప, ఆముదం, కంది, వేరుశనగ, సజ్జ,కొర్ర, మొక్కజొన్న, తదితర పంటలు ఆరకొర వర్షాలతో దెబ్బతిన్నాయి.కావునా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం లో వీఆర్ ఓ కిషోర్ వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు,రఘు, మురళి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన కోట్ల సుజాతమ్మ

విశాలాంధ్ర - హాలహర్వి : మండలంలోని అర్ధగిరి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దాసరి రామాంజనేయ కుమారుడు దాసరి భీమలింగ ద్విచక్ర వాహనంపై బుధవారం వెళుతుండగా ఎదురుగా కారు వచ్చి ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు .బాధితుడిని హుటాహుటిగా అంబులెన్స్ ద్వారా ఆలూరు ఆసుపత్రికి తరలించారు.ప్రమాదం జరిగిన సంఘటన సమాచారం అందుకున్న ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ కోట్ల సుజాతమ్మ, టిడిపి యువ నాయకుడు రఘు ప్రసాద్ రెడ్డి బాధితుడిని ఆసుపత్రిలో పరామర్శించి వైద్యాధికారులతో మాట్లాడారు. మెరుగైన వైద్య సౌకర్యం కోసం కర్నూలుకు తరలించారు.కర్నూలు వైద్యాధికారులతో మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ వైద్య చికిత్స అందించి ఆరోగ్యం కాపాడాలని విజ్ఞప్తి చేశారు.

బాల్యవివాహాలు జరిపిస్తే చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర - హొలగుంద : మండలంలో 18 ఏళ్ల వయస్సులో ఉన్న బాలబాలికలకు వివాహాలు జరిపిస్తే చర్యలు తీసుకుంటామని మండల ప్రత్యేక అధికారి కే.రామచంద్రయ్య హెచ్చరించారు .బుధవారం అంగన్వాడి సూపర్వైజర్ శీబా రాణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.కే.రామచంద్రయ్య మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలు గ్రామాల్లో బాల్యవి వాళ్ల జరగకుండా నిగావహించాలని బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు గురించి ప్రజలకు వివరించాలని కోరారు.చదివే విద్యార్థులకు వివాహాలు జరపకూడదని అన్నారు. సమావేశంలో ఎండిఓ సుహాసినమ్మ, ఈఓఆర్ డి.చంద్రమౌళీశ్వర గౌడ్, అంగన్వాడీ సూపర్వైజర్ షీబా రాణి ,అంగన్వాడీ కార్యకర్తలు ఎల్లమ్మ,మంజుల,ఈరమ్మ ,రంగమ్మ ,మంగమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

నా దేశం.. నా మట్టిపై విద్యార్థులు ర్యాలీ

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు నా దేశం .. నా మట్టి కార్యక్రమంలో భాగంగా అజాద్ కా అమృత మహోత్సవాలలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమా రాజేశ్వరి ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ఇంటింటి నుంచి సేకరించిన మట్టిని ఎంపీడీఓ ప్రభాకర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.